# 3. తరంగ దృశాశాస్త్రం

## ముఖ్యాంశాలు

1. ఒకే దశ గల బిందు పథంను తరంగాగ్రం అంటారు.

---

2. **హైగెన్స్ నియమం :** తరంగాగ్రంపై గల ప్రతి బిందువు కాంతి జనకం వలె పనిచేసి, గౌణ తరంగాలను పుట్టిస్తుంది. ఈ గౌణ తరంగాలన్నీ కలిసి, తరువాత కాలంలో వచ్చే తరంగాగ్రాన్ని ఏర్పరుస్తాయి.

---

3. **సంబద్ధ తరంగాలు :** సమాన పౌనఃపున్యం గల రెండు తరంగాల మధ్య దశా భేదం కాలంతో మారకుండా స్థిరంగా ఉంటే ఆ తరంగాలను సంబద్ధ తరంగాలు అంటారు.

సంబద్ధ కాంతి తరంగాల వల్ల జరిగిన కాంతి వ్యతికరణ పట్టీలను మాత్రమే మనం చూడగలం.

---

**అసంబద్ధ తరంగాలు :** రెండు తరంగాల పౌనఃపున్యం సమానమైనప్పటికీ వాటి మధ్య దశా భేదం కాలంతో పాటు మారుతుంటే, ఆ తరంగాలను అసంబద్ధ తరంగాలు అంటారు.

అసంబద్ధ తరంగాల వల్ల ఏర్పడిన వ్యతికరణ పట్టీలను మనం చూడలేము.

---

4. తరంగ తీవ్రత దాని కంపన పరిమితి వర్గానికి అనులోమానుపాతంలో ఉండును. $I = KA^2$

---

5. **కాంతి వ్యతికరణం :** రెండు లేదా అంతకంటే ఎక్కువ సంబద్ధ కాంతి తరంగాలు అధ్యారోపణం చెందిన ప్రాంతంలో ఫలిత కాంతి తీవ్రత ప్రాంతాన్ని బట్టి మారుతూ ద్యుతిమయ, ద్యుతిహీన పట్టీలను ఏర్పరిచే దృగ్విషయాన్ని కాంతి వ్యతికరణం అంటారు.

---

రెండు తరంగాల వ్యతికరణంలో, తెరపై ఏదేని బిందువు వద్ద ఉండే కాంతి తీవ్రత

$$I = 4\, I_0 \cos^2 (\phi/2)$$

దీనిలో $I_0$ = ఒక్కొక్క తరంగ తీవ్రత మరియు

$\phi$ = కాంతి తరంగాల మధ్య దశా భేదం.

గరిష్ఠ తీవ్రతకు షరతు : $\phi = 0, \pm 2\pi, \pm 4\pi \ldots.$

ఫలిత కాంతి గరిష్ఠ తీవ్రత $I_{max} = 4\, I_0$

కనిష్ఠ తీవ్రతకు షరతు : $\phi = \pm \pi, \pm 3\pi, \pm 5\pi \ldots..$

ఫలిత కాంతి కనిష్ఠ తీవ్రత $I_{min} = 0$

---

తెరపై ఏర్పడే n వ ద్యుతిమయ (వెలుగు) పట్టీ దూరం:

$$x_n = \frac{n\lambda D}{d}$$

---

తెరపై ఏర్పడే n వ ద్యుతిహీన (చీకటి) పట్టీ దూరం :

$$x_n = \left(n + \frac{1}{2}\right)\frac{\lambda D}{d}$$

---

**పట్టీ వెడల్పు :** $\beta = \frac{\lambda D}{d}$

దీనిలో $\lambda$ = తరంగదైర్ఘ్యం,

D = చీలికలు మరియు తెరల మధ్య దూరం,

d = $S_1, S_2$ చీలికల మధ్య దూరం

---

6. **వివర్తనం :** కాంతి మార్గంలో ఉంచిన నిరోధకం యొక్క పదునైన అంచుల వద్ద కాంతి వంగి ప్రయాణించే దృగ్విషయాన్ని కాంతి వివర్తనం అంటారు.

---

ఒక సన్నని చీలిక వల్ల ఏర్పడిన కాంతి వివర్తన పట్టీల మధ్యలో ద్యుతిమయ పట్టీ ఉంటుంది. తరువాత వచ్చే ద్యుతిమయ పట్టీల తీవ్రత క్రమంగా తగ్గుతుంది.

---

ఒంటి చీలిక వివర్తన పట్టీలలో ద్యుతిహీన పట్టీకి షరతు: $a\sin\theta = n\lambda$ ; $n = \pm 1, \pm 2, \pm 3 \ldots.$

---

ఒంటి చీలిక వివర్తన పట్టీలలో ద్యుతిమయ పట్టీకి షరతు: $a\sin\theta = (n + ½)\lambda$. ; $n = \pm 1, \pm 2, \pm 3 \ldots..$

---

7. **ధృవణం :** కాంతి తరంగ తిర్యక స్వభావాన్ని ఒకే తలానికి పరిమితం చేసే దృగ్విషయాన్ని కాంతి ధృవణం అంటారు.

---

8. **మాలస్ నియమం :** $I = I_0 \cos^2 \theta$

---

9. **బ్రూస్టర్ నియమం :** $n = \tan i_B$

---

10. **ఫ్రెనెల్ దూరం :** $z_F = \frac{a^2}{\lambda}$

BABY BULLET-Q